# లార్డ్ ఆఫ్ లైఫ్ మినిస్ట్రీస్

పోస్ట్ బాక్స్ నెం. 2007, ఫైర్ ఫాక్స్. వి.ఏ. 22031.


## ప్రేమాతిశయము చేత ఉత్తేజభరితులగుట (Sick in love)


జాయిసీ మోరిస్ By Joyce Morris 16/01/2002


మనము మత్తయి సువార్త 24 వ అధ్యాయము చదువుకోబోతున్నాము. ఎందుకనగా మనము ఇప్పుడు అదే కాలములో ఉన్నాము కాబట్టి. రెండు విషయాలను గురించి నేను మీకు తెలియ చేయాలని ఆశపడు చున్నాను. మత్తయి 24:7 **జనము మీదికి జనమును రాజ్యము మీదికి రాజ్యమును లేచును. ఇప్పుడు ఆ విధంగా జరగడం లేదా? అక్కడక్కడ కరవులును భూకం పములును కలుగును; ఇవన్నియు వేదనలకు ప్రారంభము.** 11 వ వచనము దగ్గరకు వెళ్లినట్లయితే అనేకమంది అబద్ధ ప్రవక్తలు వస్తారు అని ఉంది. ఎందుకు అనేకమంది మోసపరచ బడతారు? ఎందుకనగా వారిలో అవిధేయత అక్రమము పెచ్చుపెరిగి పోవడం వలన దేవుని కొరకైన ప్రేమలో వారు చల్లారి పోయారు. అయితే 13 వ వచనము చదివినట్లయితే అంతము వరకు సహించిన వాడెవడో వాడే రక్షిం పబడును అని ఉంది. 14 వ వచనము మరియు ఈ రాజ్య సువార్త సకల జనులకు సాక్ష్యార్థమై లోకమం దంతటను ప్రకటింప బడును; అటు తరువాత అంతము వచ్చును. ఇప్పుడు మత్తయి 24:15 వ వచనము దగ్గర నేను ఆగిపోవాలి. ఎందుకంటే మనము దాని గురించే తెలుసు కోబోతున్నాము. కాబట్టి ప్రవక్తయైన దానియేలు ద్వారా చెప్పబడిన నాశనకరమైన హేయ వస్తువు పరిశుద్ధ స్థలమందు నిలుచుట మీరు చూడగానే- నాశన కరమైన హేయ వస్తువు అనగా యేమిటో మీరు నిజముగా తెలుసుకోవాలి. దాని అర్థం యేమిటో నేను వివరించ బోవుచున్నాను. పరిశుద్ధ స్థలములో నిలవడం అనే దానిని గురించి కూడా మనం అర్థం చేసుకోవాలి.

చదువు వాడు గ్రహించును గాక అని ఇక్కడ వ్రాయబడి ఉంది. నాశన కరమైన హేయ వస్తువును గురించి, పరిశుద్ధ స్థలంలో నిలువబడటం గురించి ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని దేవుడు కోరుచున్నాడు.

రెండు వారముల క్రితము పరిశుద్ధ స్థలంలో నిలువ బడుటను గురించి దేవుడు నాతో మాట్లాడి యున్నాడు. అయితే ఈ వారం నేను దేవుని ఆత్మతో నింపబడి యున్నప్పుడు పరమగీతము గురించి దేవుడు మాట్లాడుట మొదలు పెట్టి యున్నాడు. మత్తయి సువార్త 3:11 లో బైబిలు చెప్తుంది, యేసుక్రీస్తు మీకు పరిశుద్ధాత్మతోను, అగ్నిలోను మీకు బాప్తిస్మమిచ్చును. ప్రతి ఒక్కరు ఈ అగ్ని బాప్తిస్మపు అనుభవములోనికి వచ్చి, ఈ అనుభవములో కొనసాగాలి. అగ్ని బాప్తిస్మము అనగా మరేమియు కాదు దేవుని ప్రేమయే. ఈ అగ్ని బాప్తిస్మము నిన్ను సరిచేసి దేవుని ప్రేమలోనికి మరియు ఆయన స్వారూప్యంలోనికి తీసుకు వస్తుంది. ఆయనను వెంబడించి నీళ్ల యొద్దకు రావడానికి నిర్ణయం తీసుకున్న మీలో ప్రతి ఒక్కరు ఆయన మిమ్ములను ప్రత్యేక పరచునట్లుగా ఆయనకు మీరు విధేయులవ్వాలి. ఆయన కొరకు మిమ్ములను ప్రత్యేక పరచుకోవడానికి ఆయన మిమ్ములను ఎన్నుకున్నాడు. యేసుక్రీస్తు ఆయనను పోలి లేని ప్రతి విషయాన్ని మీలో దహించి వేస్తాడు. అదే అగ్ని బాప్తిస్మము. పరిశుద్ధాత్మతోను అగ్నిలోను బాప్తిస్మము పొందిన అనుభవాన్ని పొందినప్పుడు యేసుక్రీస్తుకు వలె అరణ్యమునకు

కొనిపోబడతారు అనగా శోధిం చబడతారు. ఈ విధమైన వ్యక్తులను నేను చాలా మందిని గమనించాను. వారు సరియైన బాప్తిస్మము పొందినప్పుడు తప్పకుండా శోధించ బడతారు.

అరణ్యము లేదా శోధించబడటం గురించి నేను మీకు వివరించాలని ఆశపడుచున్నాను. ఆత్మలేదా ఒక ప్రాణి తన స్థితిని గురించి సరియైన అవగాహనలోనికి వచ్చేంత వరకు చాలా దశల ద్వారా వెళ్లవలసి వస్తుంది అని చెప్పడానికి సొలొమోను రచించిన పరమగీతము చక్కని ఉదాహరణగా చెప్పవచ్చును. తన జీవితంలో క్రీస్తును ప్రత్యక్షపరచే స్థితికి రావడం, అభివృద్ధి చెందడం అనేది ఒక వ్యక్తికి ఇంకా అందమైన విషయంగా చెప్పవచ్చును.

తిరిగి జన్మించిన అనుభవం కలిగిన మీలో ప్రతి ఒక్కరు దేవుని కొరకు ప్రత్యేకించ బడతారు. మీరు మీకు సంబంధించిన వారు కాదు. కాబట్టి నీవు ఒక ప్రయాణమును మొదలు పెట్టావు అది ఆత్మీయ ప్రయాణము. ఈ ప్రయాణంలో కొంతమంది ఎక్కువ సమయము తీసుకుంటారు. కొంతమంది చాలా తక్కువ సమయంలో ముందుకు కొనసాగుతారు.

దేవుని సహవాసంలో మన ఆత్మ అభివృద్ధి చెందుతుంది. సొలొమోను పుస్తకాన్ని ప్రభువు నాకు గుర్తు చేయడానికి కారణం యేమనగా మత్తయి 24:15 వ వచనములో చెప్పబడిన నాశన కరమైన హేయవస్తువు మరియు పరిశుద్ధ స్థలములో నిలువబడుట అనే విషయాలు దీనితో ముడిపెట్టబడి ఉన్నాయి. ఇది ఆశక్తికరంగా లేదా? క్రీస్తులో నీవు, నేను అభివృద్ధి చెందడం కొరకు వ్రాయబడిన పుస్తకము సొలొమోను పుస్తకము. ఇది దేవునిలో అభివృద్ధి చెందే ఒక విధానము. అరణ్యపు అనుభవాన్ని మనమెందుకు కలిగియుండాలి అనే విషయాన్ని కూడా ఇది వివరిస్తుంది. అరణ్యము లేదా శోధన అనేది నీ మనస్సులోనే చోటు చేసుకుంటుంది. మీకు సహాయకరంగా ఉండడానికి పరమగీతము పుస్తకము నుండి కొన్ని విషయాలను నేను మీకు తెలియ చేయాలనుకుంటున్నాను.

ఈ పుస్తకములో మొదటి విషయము యేమనగా ఆమె ప్రభువు ముద్దులను అనుభవిస్తుంది. ప్రభువు ముద్దులు అనగా దేవుని ప్రేమను అనుభవిస్తుంది. ప్రభువు ప్రేమ ఎలాంటిదో ఆమె తెలుసుకోవడం మొదలుపెట్టింది. ఆ ప్రేమ ఆమె ఇంతకు ముందు ఎన్నడూ అనుభవిం చనటువంటిది. అన్ని జాతుల వారు అన్ని వర్గాల వారు ప్రేమ కొరకు పరితపిస్తున్నారు. నిజమైన ప్రేమను కనుగొనడానికి రకరకాల ప్రజలు రకరకాల సహవాసాల ద్వారా దొరుకుతుందని వెదుకు చున్నారు. మానవులు ఎప్పుడూ కూడా ఇతరులు తమను అర్థం చేసుకోవాలని, ప్రేమించాలని, అంగీకరించాలని, ఇష్టపడాలనే స్థితిలో తయారు చేయబడ్డారు. ఏదో ఒక రకమైన ప్రేమ కొరకు చూడడం అనేది ప్రతి వ్యక్తి యొక్క జీవితంలో ఒక భాగము. ఒక మనిషి ప్రయాణపు బాటలో మనసుకు అనేకమైన బాధలు వేదనలు, దు:ఖములు కలుగు తాయి. అయితే దేవుని ప్రేమ మాత్రమే మన మనస్సుకు నిజమైన తృప్తిని కలిగిస్తుంది. యేసుక్రీస్తు ప్రేమను అర్థం చేసుకుని అనుభవించడం మొదలు పెట్టినప్పుడు ఆయన ప్రేమను మించినది ఈ లోకములో మరేదియు లేదు అనే అవగాహన లోనికి రాగలరు. పరమగీతము 1:2 **నోటి ముద్దులతో అతడు నన్ను ముద్దు పెట్టుకొనును గాక నీ ప్రేమ ద్రాక్షారసము కన్న మధురము.**

వారు వెదుకుచున్న ప్రేమ వారిలోపలే ఉంది అది దేవుడే అనే విషయాన్ని వారు అర్థం చేసుకోవాలి. వారికి బయట వెదికేదంతా వారికి బాధను కలిగించేదే. అందుకే సొలొమోను వ్రాసిన పరమగీతము పుస్తకములో మొదటి అధ్యాయములో ఆమె చెప్పిన మొదటి విషయము యేమనగా "నన్ను ఆకర్షించుము" అని చెప్పబడింది.

ఈ అద్భుతమైన ప్రేమను

పొందుటకు ప్రియుడైన యేసుకు మొర్ర పెట్టాలి అనే విషయాన్ని ఆత్మ గ్రహించింది. ఇక్కడ ప్రతి వ్యక్తి ఏదో ఇక స్థాయిలో దేవుని ప్రేమను అనుభవిస్తాడు. నీవు దేవునితో నడుస్తూ ఆయనలో ఎదిగే కొలది, అంతం లేని, ఎవ్వరూ ఎడబాపనేరని ఎత్తైన, లోతైన, విశాలమైన ప్రేమను అనుభవిస్తూ ఉండగలవు. ఈ ప్రేమ నిన్ను లోకమునుండి ఎక్కువగా, మరి ఎక్కువగా బయటకు తీసుకువచ్చి దేవునిలో మరింత లోతైన అనుభవ ములోనికి తీసుకొని పోవును.

ఈ ప్రక్రియ మొదటిలో ఆత్మ ఇంకనూ కొన్ని విషయాలు కావలెను అని ఆశించును. ఆ విధంగా ఆశించి, వాటి వెంట పరుగెడు తున్నప్పుడు, నీ మనస్సుకు దేవుని నిజమైన అవసరత అనే సత్యాన్ని గ్రహించే వరకు ఆయన సహనముతో కనిపెడుతూ ఉంటాడు. ఏ స్థలములో ఏ విషయాల ద్వారా నీ జీవితంలో నెరవేర్పు కలుగును అని నీవు గ్రహిస్తావో ఆ స్థలమునకు వచ్చుట ద్వారా నీవు వట్టివాడవుగా చేయబడతావు. ఒక వేళ అది నీ గృహంలోకాని, నీ ఉద్యోగంలో కాని, లేక అనేక ఇతర విషయాలలో నెరవేర్పు కొరకు ఆశించినట్లయితే ఆ నెరవేర్పు జరిగిన తరువాత నీవు వట్టివాడవుగా చేయబడతావు. తండ్రియైన దేవుని నుండి వచ్చు ప్రేమ మాత్రమే నీ హృదయమును సంతోషముతో నింపగలదు. అందు చేతనే పరమగీతము మొదటి అధ్యాయము లో నన్ను నీ వైపుకు ఆకర్షించుము అని చెప్పబడింది.

ఈ ప్రయాణంలో దేవుడు నీకు అగ్నిబాప్తిస్మము ఇచ్చినప్పుడు ఒక సారి వెనుకకు చూడు. వెనుకకు చూచి నీవు ఎక్కడనుండి వచ్చావో జ్ఞాపకము చేసుకుంటే, నీవు ఏ స్థితినుండి వచ్చావో అనే దానిని మరల మరల జ్ఞాపకం చేసుకుంటావు. ప్రభువు ప్రేమ నిన్ను పట్టుకొనక ముందు ఉన్న స్థితిని జ్ఞాపకము చేసుకొన్నట్లయితే ప్రస్తుతం ఉన్న నీ స్థితిని ఎంత ఉన్నతమైనదిగా చేశాడు అనే విషయాన్ని అర్థం చేసుకోగలవు.

నీవు ఆయన దగ్గరకు వచ్చిన తరువాత నిన్ను విరగగొట్టి దీనునిగా చేశాడు. దేవునితో సహవాసము కలిగి ఎదుగుట అనే ప్రక్రియలో ఉన్న సమస్య యేమిటి అంటే అనేక సార్లు ఆత్మ ఇతర మార్గాలలో ఉన్న అనేక విషయాలవైపు ఆకర్షింప బడుట వలన మనస్సులో గర్వము, డంబము చోటు చేసుకుంటాయి. ఉండవలసినంత దీనత్వము నీవు కలిగియుండక పోయినట్లయితే అది దిగజారుటకు ప్రారంభం అవుతుంది. దేవుడు నీ అవసరాలను తీర్చుచున్న కొలది, అవన్నీ పొందుటకు అర్హుడవుగా భావిం చుకొనుట ద్వారా దేవుని అవసరతను తిరస్కరించు చున్నావు. ఇక మునుపటి వలె ఆయన మీద నీవు ఆధారపడవు. దీనిని నేను చాలా సంవత్సరాల నుండి గమనిస్తూ, చాలామంది జీవితాలలో ఇలా జరుగుట నేను చూస్తున్నాను.

షూలమ్మీతీ స్త్రీ వలె ఆత్మ దేవుని వైపు తిరిగినప్పుడు ఆమెకు తెలుసు ఆమె నల్లనిది, సౌం దర్యవంతురాలు కాదు అనే విషయము. నీవు దేవుని యొద్దకు వచ్చినప్పుడు నీ జీవితంలో నీవు చేసిన తప్పిదములను ఎత్తి చూపిస్తాడు. నీ జీవితంలో మార్పు చెందవలసిన అవసరత ఉందని నీవు గ్రహిస్తావు. షూలమ్మీతీ తన స్థితిని చూడగలిగినది.

ఆమె నేను నల్లని దానను అంటుంది, అయితే దేవుడు అం టున్నాడు నా భోజనపు బల్లయొద్దకు రా, నా భోజనపు బల్ల యొద్దకు వచ్చి విందు ఆరగించు అంటున్నాడు. మనలో ప్రతి ఒక్కరి పట్ల దేవుడు చేసినది అదే. ఆయన భోజనపు బల్ల యొద్దకు నిన్ను తీసుకుని వచ్చాడు.

ఈ రోజు ఆయన వాక్యమును విరిచి వడ్డించే భోజనపు బల్లయొద్దకు ఆయన నిన్ను తీసుకుని వచ్చాడు. నీవు అందులో పాలు పొందునట్లు అది విరవబడింది. ఆయన ప్రేమను బట్టి ఆయన భోజనపు బల్ల యొద్దకు నిన్ను ఆహ్వానిస్తున్నాను అని ఆయన చెప్తున్నాడు. షూలమ్మీతీ నల్లనిది,

అందవిహీనమైనది అయినప్పటికి ఆమె మార్పు చెందవలసిన అవసరతను అర్థం చేసుకుంది అని ప్రభువు చెప్పుచున్నాడు. ఇది మనస్సులో జరిగే మార్పు ప్రక్రియ. ఆయన మంచి కాపరి కాబట్టి మన ఆత్మను చెరనుండి విడిపించుట ద్వారా ఆయనతో సమాధాన ప్రక్రియ గుండా ఆత్మ వెళ్లు చున్నది.

మీరందరు అగ్ని బాప్తిస్మపు అనుభవాన్ని కలిగియున్నారు కాబట్టి దేవుడు మిమ్ములను పరిపూర్ణులుగా మార్చే విధానాన్ని మీరు అర్థం చేసుకుంటారు. ఆయన పరిపూర్ణ ప్రేమలోనికి మిమ్ములను తీసుకు వస్తున్నాడు. నీవు కలిగియున్న ఈ ప్రయాణంలో నీకు ఉన్న భయాలన్నిటిని దహించివేస్తాడు. నీవు ఈ అరణ్య ప్రయాణంలో ఉండగా, నీవు ఇంతకు ముందు విన్నట్లుగా దేవుని స్వరాన్ని వినకుండా ఎందుకు ఈ మార్గంలో నేను వెళ్లవలసి వస్తుంది అని ఆశ్చర్యపోతావు. నిన్ను పరీక్షించడానికి దేవుడు ఈ అరణ్యామార్గపు అనుభవాన్ని అనుమతించాడు. వారు నన్ను ప్రేమిస్తున్నారా? వారు నిజముగా నన్ను ప్రేమిస్తున్నారా? అని ప్రభువు ప్రశ్నిస్తున్నాడు. వారు నా స్వరము వినకుండునట్లు నేను వెనుకకు మళ్లుదును అని ప్రభువు చెప్పుచున్నాడు. ఆయన స్వరము నీకు వినబడక పోయినప్పటికి విడువకుండా ఆయనను వెతకడం కొనసాగించు.

షూలమ్మీతీ గురించి ఒక విషయం మాత్రము స్పష్టముగా చెప్పవచ్చును అది యేమనగా ఆమె ఎల్లప్పుడూ తన ప్రియుని గురించి వెతుకుచూ ఉన్నది. ఆయన ఎక్కడ ఉన్నాడు? ఆయన ఎక్కడికి వెళ్లాడు? అని ఆమె అడుగుచున్నది. ఆ విధంగా అరణ్య మార్గంలో ఉండగా ఆమె దారి తప్పినది.

ఓ దేవా, మేము కొన్ని ముఖ్యమైన విషయాలలోనికి వెళ్లబోతున్నాము. మీరు షూలమ్మీతీ స్త్రీ వలె ఉండాలని ఈ రోజు మీకు సవాలు చేస్తున్నాను. ఆయన వైపు ఆకర్షించ బడునట్లు ఎడతెగక మొఱ్ఱపెట్టండి. ఈ రోజు ఏది మిమ్మల్ని ఆకర్షిస్తుంది? నీ ప్రాధాన్యతలు యేమైయున్నవి? నీ మనస్సులో యేమి ఉందో దాని వైపు నీవు ఆకర్షించబడతావు అనే విషయాన్ని నీవు తెలుసుకోవాలి. నీవు ఆయన వైపు ఆకర్షించ బడినట్లయితే నీవు నిద్ర లేచినప్పుడు, దినమంతా మరియు నిద్రకు వెళ్లేవరకు ఆయన నీ మనస్సులోనూ, నీ హృదయంలోనూ ఉంటాడు. ప్రేమలో పడ్డ వారిని నీవు గమనించావా? వారు ప్రేమించిన ప్రియుడు లేదా ప్రియురాలిని మనస్సులో నుండి తీసివేయ లేనంతగా ప్రేమాతిశయము చేత ఉత్తేజభరితులై ఉంటారు. మీరు వారితో ఉన్నప్పుడు వారు మాట్లాడేదంతా వారు ప్రేమించిన వారిని గురించే ఉంటుంది. వారుప్రేమాతిశయము చేత ఉత్తేజ భరితులైనవారు. అలాంటి వారు ఎవరితోనైన, మరి దేనిగుంచి యైనా మాట్లాడ గలరా? మాట్లాడలేరు. మంచిది, అయితే దేవుడు కూడా మనలను ఆ విధంగా ఉండాలని, ఆయనతో దినములను ప్రారంభించి ఆయన చెప్పినది చేసేవారుగా ఆయనను మొదటి స్థానంలో ఉంచేవారుగా ఉండాలని ఆయన ఆశిస్తున్నాడు. దేవుని పట్ల ప్రేమాతిశయము చేత ఉత్తేజభరితులుగా ఉండాలంటే నీవు కొంత పని చేయాలి. నీ స్వంత కోరికలను ప్రక్కన పెట్టాలి. ఈ నియమాలను నీ జీవితంలో ప్రతి దినము అన్వయించుకొని అనుసరించాలి.

మత్తయి 24:15 **“కాబట్టి ప్రవక్తయైన దానియేలు ద్వారా చెప్పబడిన నాశన కరమైన హేయ వస్తువు పరిశుద్ధ స్థలమందు నిలుచుట మీరు చూడగానే- చదువువాడు గ్రహించునుగాక”** ఇక్కడ మనకు కనిపించేది “పరిశుద్ధ స్థలమందు నిలుచుట”.

నాశనకరమైన హేయ వస్తువు అరణ్యమునకు లేదా శోధించబడటానికి అనుమతించబడిన ప్రజలను గురించి చెప్పబడినది. వారు క్రీస్తులో ఎప్పటికి ఫలించనివారు. వారి పొలము విడువబడినదిగాను, ఫలము లేనిదిగాను ఉంది. ఇటువంటి ఫలము లేని

స్థితి సర్వశక్తుడైన దేవునికి, వారికి మధ్య ఉన్న సంబంధమును పోగొట్టేదిగా ఉంది. హేయమైనది పరిశుద్ధ స్థలమందు నిలుచుట అనగా అనుదిన బలి అర్పణ తొలగించ బడుట.

ఒక్క నిముషం సొలొమోను దగ్గరకు వెళదాము. యెరూషలేము కుమార్తెలతో షూలమ్మితీ చెప్పినది యేమనగా ప్రేమలో నేను తృప్తి పడేవరకు నన్ను ఇబ్బంది పెట్టవద్దు. నా ప్రియునితో నాకున్న సంబంధము ను పాడు చేయవద్దు. నా ప్రియునితో కలసి నడచునప్పుడు నేను తృప్తి చెందే వరకు నన్ను కలత చెందనీయ వద్దు. ఆమె తన ప్రియుని ప్రేమను బట్టి ఇంకా తృప్తి చెందలేదు. తన ప్రేమ బలముగా లోతుగా ఎదగ వలసిన అవసరత ఉందని ఆమెకు తెలుసు. కనుక ప్రేమలో తృప్తి పడే స్థలమునకు వచ్చు వరకు నన్ను కలవర పెట్టవద్దు. ఆయన నన్ను ప్రేమిస్తున్నాడు అని తెలుసు కాని ఆయన ప్రేమించినంతగా నేను ఆయనను ప్రేమించ లేనందుకు నేను అసంతృప్తి చెందుచున్నాను అని ఆమె చెప్పుచున్నది.

ఇక్కడ నేను యేమి చెప్పడానికి ప్రయత్నిస్తున్నానో మీరు చూ స్తున్నారా? తన ప్రియునితో ఇంకా లోతైన సంబంధములో ఎదగ వలసిన అవసరత ఉందని ఆమెకు తెలుసు. పరమగీతము 2:7 వారి సొంత ఆలోచనను బట్టి వెళ్లమని ఆమె చెప్పియున్నది. మరొక మాటలో చెప్పాలంటె శరీర ఆశలను అనుసరించి నడవాలని ఆశించినట్లయితే నీ మనస్సు తృప్తి కొరకు ఆ ప్రకారమే చేయుము. నీ స్వంత ఇష్టమును అనుసరించుము. పరమగీతము 2:7 **యెరూషలేము కుమార్తెలారా, పొలములోని ఇఱ్ఱులను బట్టియు లేళ్లను బట్టియు ( అవి వాటి స్వంత ఆలోచనలను వెంబడించడానికి స్వేచ్చ కలిగినవి) మీ చేత ప్రమాణము చేయించుకొని ప్రేమకు ఇష్టమగు వరకు మీరు లేపకయు కలత పరచకయు నుండుడని మిమ్మును బతిమాలు కొను చున్నాను.**

ప్రతి ఒక్కరు వారి స్వంత రక్షణ కొరకు ప్రయాస పడాలనే అవగాహనను ఆమె కలిగియున్నది. నా వ్యక్తిగత సంబంధము జోలికి రావద్దు, నా మార్గములో నుండి నన్ను బయటకు లాగుటకు ప్రయత్నించవద్దు అని ఆమె చెప్పుచున్నది. నేను ఒక ప్రయాణములో ఉన్నాను అది ఒక పద్ధతి ప్రకారము వెళ్లుచున్నది. నా ఆత్మ అభివృద్ధి చెందుతుంది. తన ఆత్మ ప్రభువు ఉద్దేశ్యము కొరకు వాడబడబోతుందని ఆమె అర్థం చేసుకొనడం మొదలు పెట్టింది. దేవుడు తనను తాను వ్యక్త పరచుకోవడానికి నీ ఆత్మ కావాలి. ఆయన కుమారుని పుట్టుకను నీ ద్వారా ప్రత్యక్ష పరచడానికి ఆయనకు నీ ఆత్మ కావాలి. ఆమె తన ప్రియుని గురించి మాట్లాడటం మొదలు పెట్టి ఈ విధంగా చెప్తుంది, నా ప్రియుడు నన్ను లేచి ఈ ప్రపంచం నుండి బయటకు రమ్మని చెప్పుచున్నాడు అని చెప్తుంది.

పరమగీతము 2:10 **ఇప్పుడు నా ప్రియుడు నాతో మాట్లాడు చున్నాడు. నా ప్రియురాలా, సుందరవతీ, లెమ్ము, రమ్ము.** ఈ ప్రపంచం నుండి బయటకు రమ్ము; పంచ ఇంద్రియముల నుండి బయటకు రమ్ము; ప్రతి దినం నీ స్వంత ఇష్టం చేయుట నుండి బయటకు రమ్ము. పరలోక సంబంధమైన స్థలములలో నాతో విహరించుటకును, నాతో పాటు పరలోక స్థలములలో కూర్చుండుటకు రమ్ము. ఆయన ఆమెను సుందరవతీ అని పిలుస్తున్నాడు. ఆ విధంగా దేవుడు నీ ఆత్మను కూడా సుందరవతి గా చూస్తున్నాడు. క్రీస్తు సిలువపై చేసిన కార్యాన్ని బట్టి దేవుడు నిన్ను చూచి సుందరవతి అని పిలుస్తున్నాడు. ఆయన చెప్తున్నాడు, ఆమె శ్రమ కాలము గతించి పోయినది కాబట్టి అరణ్యము నుండి బయటకు రమ్మని పిలుస్తున్నాడు. ఓ ప్రభువా!

ఇశ్రాయేలీయులు మూడు దినములు మాత్రమే అరణ్యములో ఉండవలసి ఉంది ఆ తరువాత

ఆయన విశ్రాంతిలో మరియు ఆయన రాజ్యములో ప్రవేశిస్తారు అని దేవుడు చెప్పియున్నాడు. కాని వారికి మూడు సంవత్సరముల ప్రయాణము 40 సంవత్సరములు పట్టినది. 3 అనేది పునరుత్థానజీవమునకు సాదృశ్యముగా ఉంది. క్రీస్తులో పునరుత్థాన జీవములోనికి ప్రవేశించవలసి ఉండగా వారు ఈ లోక సంబంధమైన మనస్సు అనే పర్వతము మీద 38 సంవత్సరములు ఉన్నారు.

ద్వితీయోపదేశకాండము 2:1 **మరియు యెహోవా నాతో చెప్పినట్లు మనము తిరిగి ఎఱ్ఱసముద్ర మార్గమున అరణ్యమునకు ప్రయాణమై పోయి బహు దినములు శేయీరు మన్నెము చుట్టు తిరిగితిమి.** వారు శేయీరు పర్వతము పై ఉన్నారు. శేయీరు పర్వతము అను మాటను గురించి చూచినట్లయితే అక్కడ ప్రజలు ఉద్రేకము, భయము మరియు అనుమానముతో నింపబడి ఉన్నారు అని చెప్పవచ్చు. అనగా లోకానుసారమైన స్వంత ఇష్టము చొప్పున నడచే ప్రజలు అని చెప్పవచ్చు. వారు దేవుని అనుసరించని ప్రజలు. 38 సంవత్సరములు ఈ పర్వతము మీద ఉండిన కాలము చాలును , ఇక మీరు బయలుదేరి ఆ పర్వతమును విడువుడి అని దేవుడు వారికి చెప్పియున్నాడు. రెండు సంవత్సరములు తరువాత వారిలో కొందరిని వాగ్దాన దేశమునకు తీసుకు వెళ్లాడు. దేవుని చిత్తాన్ని నెరవేర్చుటకు వారి జీవితంలో అనుమతించ లేదు. వారికున్న అపనమ్మకము మరియు భయము వారిని వాగ్దాన దేశంలోనికి వెళ్లకుండా చేసినవి. కాని దీనులైన కొందరు వారినుండి ప్రత్యేకించబడ్డారు. దేవుని మాటను నమ్మిన మరియు విధేయత చూపిన యెహోషువ, కాలేబు ప్రత్యేక మనసు కలిగి వాగ్దాన దేశంలో ప్రవేశించారు. హెబ్రీ 4 వ అధ్యాయంలో విశ్రాంతిలో ప్రవేశించలేని వారిని గురించి వ్రాయబడి ఉన్నది. వారు అవిశ్వాసము వలన విశ్రాంతి లోనికి ప్రవేశించలేకపోయిరి. అవిశ్వాసము భయమును పుట్టించును. దేవుడు వారి కొరకు ఏర్పరచిన దానిలోనికి వారు రాలేకపోయిరి. నీవు దేవుని దగ్గరకు వచ్చినపుడు, దేవునితో నీవు ఒక ప్రయాణమును కలిగి ఉంటావు. ఈ ప్రయాణంలో నీ ఆత్మ దేవునిని అనుమతించుట ద్వారా దేవుడు నీ హృదయమును సరిచేసి ఆయన వలె లేని లక్షణాలను దహించి, నిన్ను నన్ను ఆయన రూపంలోనికి మారుస్తాడు.

అగ్ని బాప్తిస్మము అనగా ఇదే. అగ్ని బాప్తిస్మము అనగా మరేమియు కాదు దేవుని ప్రేమయే. ఈ ప్రయాణంలో నీవు పోవుచున్నప్పుడు దేవుని పరిపూర్ణమైన ప్రేమ మరియు ఆయన స్వరూపంలోనికి మార్చబడతావు. అప్పుడు నీలో భయముండదు, భయముతో కూడిన ఆలోచనలు ఉండవు. వీటిని గురించి ఆలోచిం చవలసిన అవసరం లేదని కాదుగాని దేవునిలో ప్రతి దానికి కారణం ఉంది. శుభవార్త యేదనగా దేవుని స్వారూప్యంలోనికి మార్చబడుచున్న వారందరూ ఒక పెద్ద పర్వతంగా మార్చబడతారు. అదే దేవుని పర్వతము. దీని క్రిందకు ప్రతి జాతి వారు వస్తారు. వీరందరు దేవుని పర్వతం వద్దకు రావాలి. వీరందరు దేవునిలో స్థిరపరచబడి, దేవుని స్వారూప్యం ధరించుకొని మనం దేవుని పర్వతం దగ్గరకు వెళ్లి దేవుని మార్గమును తెలుసుకొందాం రండి అని చెప్తారు. ఓహ్ ప్రభువు కృపామయుడు. యెషయా 2:3 **ఆ కాలమున సీయోనులో నుండి ధర్మ శాస్త్రము యెరూషలేములో నుండి యెహోవా వాక్కు బయలు వెళ్లును. జనములు గుంపులు గుంపులుగా వచ్చి యాకోబు దేవుని మందిరము నకు యెహోవా పర్వతమునకు మనము వెళ్లుదము రండి ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు.**

పైన చెప్పబడిన సత్యాన్ని దేవుడు మీలో ప్రతి ఒక్కరిలో నెరవేర్చుచున్నాడు. నీవు ఆ పర్వతముగా

మారుచున్నావు. అది ఆయన పర్వతము, ఆయన మనస్సు ఆయన స్వభావము. బైబిల్‌లో చాలా రకాల పర్వతములను గురించి చెప్పబడింది. పర్వతము అనేది మానవ హృదయ స్థితి. ఈ వారంలో నీవు ఏ పర్వతం మీద ఉన్నావో నాకు తెలియదు గాని దేవుడు ఒకే ఒక పర్వతం మీద నీవుండాలని కోరుచున్నాడు. అదే పరిశుద్ధ స్థలము. ఈ పరిశుద్ధ స్థలమే దేవుని పర్వతము మరియు సృష్టి యొద్దకు ప్రవహించే ప్రేమ పర్వతము. ఇది వారం వెంబడి వారం మనము దేవుని సన్నిధికి వచ్చినప్పుడు ఆత్మలో జరిగే కార్యము. దేవుడు మంచివాడు కాడా?

షూలమ్మితీ తన ప్రియుని ప్రేమించుటకు సిద్ధపడినపుడు అతడు ఆమెను కొండ ప్రాంతమునకు తీసుకొని వెళ్లి కొండ గుహలలో కూర్చుండ బెట్టెను. అది క్రీస్తులో దాగి యుండుటకు ప్రారంభము. ఆమె ఆయనను హత్తుకొని ఉండిన కొలది ఆమె హృదయం కదిలింపబడి ఆయనకు కీర్తన పాడును. పరమగీతము 2:15 **మన ద్రాక్షాతోటలు పూత పట్టియున్నవి ద్రాక్షాతోటలను చెరుపు నక్కలను పట్టుకొనుడి సహాయము చేసి గుంట నక్కలను పట్టుకొనుడి.** పై వాక్యములో చెప్పబడినట్లుగా అకస్మాత్తుగా ఆమె గుంట నక్కలను చూస్తుంది. ఈ నక్కలను గూర్చి అతడు ఆమెకు చెప్పలేదు కాని ఆయనతో ఆమెకున్న సంబంధమును బట్టి ఆమె ద్రాక్షా తోటను అనగా ఆయన కోరిన విధంగా ఉండకుండా పాడు చేయాలని ప్రయత్నించే చిన్న చిన్న నక్కలను ( అనగా ఈ లోక సంబంధమైన విషయాలను) ఆమె చూడటం మొదలు పెట్టింది. కావున మన ప్రేమ అనే ద్రాక్షతోటను పాడు చేయు గుంట నక్కలను తోలివేయుము అని కీర్తన పాడుతుంది. ఆయనతో ఉన్న ప్రేమను పాడుచేయు నక్కలు ఇవే.

చాలా సార్లు మనకు తెలియకుండానే ఈ నక్కల బారిన పడుతూ ఉంటాము. చాలా మంది దైవ సేవకులు ఈ నక్కల చేత మోసగించబడియున్నాము అనే నిజాన్ని గ్రహించలేని స్థితిలో ఉన్నారు. కాని దేవుని కృప మాత్రమే నక్కల కుయుక్తులను గ్రహింప చేసి వాటి మార్గముల నుండి విడుదల పొందుటకు మనలను బలపరచును.

క్రీస్తులో మన నడక మరియు మన ఎదుగుదల విషయంలో పైన చెప్పబడిన విషయాన్ని మనలో ప్రతి ఒక్కరూ అన్వయించుకోవాలి. ఆయనతో ఆమెకున్న సన్నిహిత సంబంధాన్ని ఆమె తెలుసుకోవడం మొదలు పెట్టింది అనే విషయాన్ని మనం ఇక్కడ చూడగలము. నా ప్రియుడు నావాడు, నేను అతని దానను అని ఆమె చెప్పుచున్నది. 17 వ వచనము **ఆయన ఆమెకు దూరమైన దానిని బట్టి ఆమె విలపిస్తుంది** అతను ఆమెకు దూరమైనను ఉదయం ప్రారంభమైనప్పుడు ఆమె హృదయంలోను మనస్సులోను మార్పు వచ్చునని ఆమె గ్రహించింది. ఆమె హృదయంలో పగలు ప్రారంభమగునని ఆమె గ్రహించినది. ఈ క్రొత్త దినంతో హృదయం పరిణతి చెందును.

పగలు ప్రారంభమై చీకటి పారిపోయే వరకు ఇది జరుగుచూ ఉండును. ఈ చీకటి దృశ్యాలు నీ మనస్సులోనికి వచ్చినప్పుడు నీకు స్పష్టమైన దృష్టి ఉండదు. నీ మనస్సులో వచ్చే ఆలోచనలు క్రీస్తులో నీకు కలిగిన శాంతిని ఆనందమును దొంగిలించును.

మనస్సు దాని ఆలోచనలు ఏ విధంగా ఒక బలమైన పర్వతం వంటి దానిని సృష్టించ గలవో ఆమె అర్థం చేసుకుంది. ఆ పర్వతాలలో చూచుటకు స్పష్టత ఉండదు కావున మన ప్రియుని చూడలేము. నీ నుండి నన్ను దూరం చేసే ఆ పర్వతాన్ని మూసివేయమని ఆమె చెప్పుచున్నది. ఆ పర్వతాన్ని మూసివేసి దాని నుండి తనను బయటకు తీసుకు రాగలడని ఆమెకు తెలుసు. ఆమె ఆలోచనలు అనే పర్వతము మీద నివసించాలని

కోరినప్పుడు ఆయన ఆ పర్వతము నుండి బయటకు తీసుకుని వచ్చి తిరిగి ప్రేమను కొనసాగించుటకు సహాయ పడును.

పరమగీతము 3:1 **ఆమె రాత్రి జామున వెళ్ళును.** దేవుడు ఎందుకు నిన్ను రాత్రి జాముకు తీసుకు వెళ్లు చున్నాడు? నీ మనస్సులో ఆయన నిన్ను రాత్రి జాముకు తీసుకు వెళ్ళడానికి కారణం అక్కడ సింహము ఉన్నది. అక్కడ ప్రాకే పురుగులు, కీటకాలు అన్నీ ఉంటాయి. రాత్రి యందు కీటకాలను, పురుగులను చూడలేమని నీకు తెలుసా? బొద్దింకలు చీకటి వచ్చే వరకు బయటకు రావు. రాత్రి సమయమందు లేచి వంట గదిలో లైటు వెలిగించినప్పుడు అక్కడ వాటిని చూడగలము. రాత్రి అనేది శీతాకాలము వంటిది. ఈ కీటకాలను, పురుగులను సంహరించుటకు మనకు శీతాకాలము అవసరమని దేవునికి తెలుసు. వాటన్నిటిని సంహరించుటకు మనకు శీతాకాలము లేకపోయినట్లయితే అవి మనలను అధిగమించి వేస్తాయి. మనకు ఋతువు అవసరమై ఉంది; అదే విధంగా మనకు రాత్రి అవసరమై ఉంది. అయితే దేవుడు కొంతమందిని ఋతువులు, రాత్రులు అవసరం లేని స్థితికి తీసుకు వస్తున్నాడు. రాత్రి ఇక ఎన్నటికి రాదు. రాత్రి అనేది నీవు మార్పు చెంద వలసిన అవసరతను సూచిస్తుంది.

షూలమ్మీతీ ఆమె భర్త స్వరాన్ని వినలేని కారణాన్న ఆయనను కోల్పోయినట్లు తలంచు చున్నది. ఆమె భర్త ఉండే ఇరుకు మార్గంలో ఉండుటకు బదులు మార్గము తప్పి ఆమె మనస్సులో చీకటి స్థలాలకు వెళ్ళినది. జీవ మార్గమైనటువంటి ఇరుకు మార్గంలో ఆయన ఉన్నాడు. నేను చెప్పే దానిని మీరు అర్ధం చేసుకో గలుగు చున్నారా? విశాల మార్గంలో ఆమె తన భర్తను ఎంత వెతికినను కనుగొన లేక పోయినది. ఆమె ప్రతి స్థలమునకు వెళ్ళి నా ప్రియుడు ఎక్కడ ఉన్నాడు అని అడుగుచున్నది గాని ఆయన ఎక్కడికిని వెళ్ళలేదు. ఆయన ఆమెతోనే ఉన్నాడు. ఇప్పుడు యేమి జరిగినదో చూడండి. ఆమె కాపలాదారుని యొద్దకు వెళ్ళి ఆమె ప్రియుడు యెక్కడ ఉన్నాడు అని విచారించినది. పరమగీతము 3:4 **నేను వారిని విడిచి కొంచెం దూరం పోగా నా ప్రాణప్రియుడు నా కెదురు పడెను వదిలి పెట్టక నేనతని పట్టుకొంటిని నాతల్లి యింటికి అతని తోడుకొని వచ్చితిని**. నీవు దేవుని పట్టుకొని దేవా నా తల్లి గృహములోనికి రా అని అడిగే వరకు రాత్రి నిలిచి ఉంటుంది. అవ్వ నీకు తల్లి మరియు సకల ప్రాణికోటికి తల్లి. నేను యేమి చెప్పుచున్నానో వినండి. నీవు సంఘం నుండి పుట్టావు. కాని సంఘంలో ఇంకను మతము ఉందని దేవునికి తెలుసు. నీలోను, నీ గృహంలోను ఉన్న అనేక ఆచారాలను మార్చవలసిన అవసరత దేవునికి ఉంది.

ఆమె తన ప్రియుని చెయ్యి పట్టుకొని తన హృదయంలోనికి రమ్మని చెప్పుచున్నది. నేను మార్పు పొందుటకు ఇష్టపడు చున్నాను గనుక నా హృదయం అనే గదిలోనికి రమ్ము అని చెప్పుచున్నది.

పరమగీతము 3:4 **నా ప్రాణ ప్రియుని వదిలి పెట్టక పట్టుకొంటిని నాతల్లి యింటికి అతని తోడుకొని వచ్చితిని నన్ను కనిన దాని యరలోనికతని తోడుకొని వచ్చితిని**. సంఘం ద్వారాను మరియు అవ్వ గర్భం ద్వారాను రకరకాల విషయాలు మన హృదయంలోనికి ప్రవేశించినవి. కాని ఈ సమయంలో తన ప్రియుని తన హృదయంలోనికి అనుమతించి తన హృదయాన్ని పరిశోధించుటకు ఆయనకు ఇష్టము లేని వాటిని తీసివేయుటకు ఇష్టపడుచున్నది. అగ్ని బాప్తిస్మము అనగా ఇదియే. ప్రభువా నిన్ను ప్రేమించే విషయంలో ఏదీ నాకు అడ్డు రాకూడదు అని చెప్పడం నీ యిష్టము మీద ఆధారపడి ఉన్నది. నా హృదయమును పరిశోధించి నీకు ఇష్టము లేని వాటిని నానుండి

తొలగించి నాలో మార్పు కలుగజేయుము అని చెప్పాలి.

ఆమె ఆత్మ ఎదుగుదలను మీరు చూడాలని నేను ఆశిస్తున్నాను. చాలా మంది క్రైస్తవులలో పైన చెప్పబడిన ప్రక్రియను గమనించాను. వారు అరణ్యము గుండా వెళ్ళి పరీక్షించబడి, రుజువు చేయబడినా సరే వారి హృదయ కాఠిన్యత తొలగిపోలేదు. వారు దేవుని మీద, తోటి ప్రజల మీద, అక్కడ ఉన్న పరిస్థితుల మీద సణుక్కున్నారు. వారి చుట్టూ ఉన్న ప్రతి ఒక్కరి మీద సణుక్కున్నారు. వారు ఆ స్థితినుండి బయటకు రాలేక పోయారు. వారిలో చాలా మంది మరణించారు. పాత నిబంధన గ్రంథంలో జరిగినట్లు అరణ్యములో చనిపోయారు. షూలమ్మితీ గురించి ఒక విషయం యేమిటి అంటే, ఆమె చీకటి రాత్రిలో ఉన్నప్పటికి తన ప్రియుని కొరకు వెతికినది, వెతకడం కొనసాగించినది. ఈ దినం నీవు ఎలాంటి పరిస్థితి గుండా వెళ్ళుచున్నావు? నీవు నీ ప్రియుని కొరకు వెతకాలి, వెతకడం కొనసాగించాలి. ఆయనను వెళ్ళనీయ వద్దు. ఆయనకు నీకు మధ్య ఉన్న ప్రేమ సంబంధమును కొనసాగించి అభివృద్ధి చేయాలి.

ప్రభువుతో నా జీవితం ప్రారంబించినప్పుడు, నేను ఆయనను నిజంగా ప్రేమిస్తున్నట్లయితే నేను ఆయనకు విధేయత చూపాలి అని అర్థం చేసుకున్నాను.

నా ఆత్మీయ జీవితం మొదట్లో నేను ఆయనను ప్రేమిస్తున్నానా లేదా అని ఆయన నన్ను పరీక్షించేవారు. దేవునికి వ్యతిరేకమైన ఆలోచనలు నాకు కలిగినప్పుడు ఆయన నాకు బయలు పరుస్తూ ఉండేవాడు. ఒకసారి నేను నా మోటారు సైకిలు మీద నుండి పడినపుడు నా కాలి చీలమండ విరిగినది. ఆ సమయంలో నేను ఒక జైలులో వాక్య పరిచర్య చేయవలసి ఉన్నది. నా కాలి చీలమండ బుడగ వలె వాచినది. నేను చాలా బాధలో ఉన్నాను దేవా నేను వెళ్ళలేను అన్నాను. దేవుడు నీవు వెళ్ళగలవు అన్నాడు. దేవుడు ఒక పని చెప్పినప్పుడు నాకు ఇష్టము ఉన్నా లేకపోయినా చేయడం మంచిదని నేర్చుకున్నాను. ఆయనకు మనకంటే బాగుగా తెలుసు. ఆయన మార్గాలు మన మార్గాలు వంటివి కావు. ఆయన నిన్ను ప్రేమించే విధం తెలుసుకుంటే, నీవు ఇంకా ఎక్కువగా ఆయనను ప్రేమించి ఆ ప్రేమను ఎవ్వరూ వేరు చేయలేని స్థితికి నీవు చేరుకోగలవు.

నేను జైలులో పరిచర్య చేయుటకు వెళ్ళి నిలబడినప్పుడు నా కాలులో కొంచెమైనా నొప్పి లేదు. పరిచర్య చేసినంత సేపు వాచిన కాలు విషయం నేను పూర్తిగా మరచిపోయాను. నేను ఇంటికి వెళ్ళుటకు కారులో కూర్చున్నప్పుడు నొప్పి మరల ప్రారంభమైనది. వాక్య పరిచర్య చేస్తున్నప్పుడు నాకు నొప్పి లేకుండా చేసినవాడవు ఇప్పుడు కూడా నొప్పి లేకుండా చేయగలవు అన్నాను. ఆయన నాకు ఈ విధంగా జవాబిచ్చాడు. నీవు తిరిగి నీ కాలును గురించి ఆలోచించడం మొదలు పెట్టావు. నీ బాధను గురించిన అనుభూతిలోనికి వెళ్ళిపోయావు. తరువాత దేవుడు నన్ను మనసాస్ అనే ప్రాంతానికి 5 సంవత్సరాలు వెళ్ళమని చెప్పాడు. అది ప్రతి ఆదివారం వెళ్ళాలి అయితే నేను నివసించే ప్రాంతానికి దగ్గర ప్రాంతం కాదు. ఇది నన్ను గొప్ప చేస్తుందని నేను చెప్పడం లేదు గాని నీవు దేవుని ప్రేమించినట్లయితే నీకు ఆయన చెప్పినది అర్థం కాకపోయినా ఆయనకు విధేయత చూపించాలి అని ఇది చూపిస్తుంది. నీవు నిజంగా ఆయనను ప్రేమించినట్లయితే ఆయన చెప్పినట్లు చేస్తావు. దాని పర్యవసానం యేమిటి అనేది నాకు తెలియదు. కాని సమయం వచ్చినప్పుడు నీ విధేయతకు ప్రతిఫలం నీవు చూడగలవు. నీవు దేవుని నిజంగా ప్రేమిస్తున్నావా అని ఆయన చూస్తున్నాడు. వారు నన్ను నిజంగా ప్రేమిస్తున్నారా?

మనుష్యులు చాలా సార్లు దేవుని నుండి దూరమగుట నేను చూశాను. ఒక యవ్వనస్తుడు ప్రతి వారం కూటమునకు ఇక్కడకు వస్తా

ఉండేవాడు. అతనికి ఒక కోరిక ఉంది. అదేమిటంటే ఒక అందమైన తెల్లటి ప్రహారీతో ఉన్న గృహము, మరియు అందమైన భార్య కావాలనే కోరిక. అతనిని చూచి చాలా కాలం అయ్యింది. ఈ మధ్య అతనిని కలసినప్పుడు అతని అవసరత తీరలేదు. అతను ఇంకా అరణ్యములోనే ఉన్నాడు. ప్రభువు కృప కలవాడు అని తలంచి దేవా ఎందుకు ప్రభువా ఆలస్యం అని అడిగాను. వారు నన్ను కోరుకోవడం లేదు జాయిసీ అని ప్రభువు చెప్పాడు.

మనస్సు దేవుడు కోరిన మార్గాలలో కాకుండా అనేక ఇతర మార్గాలలో విహరించాలని కోరుకుంటుంది. ఆ విధంగా ప్రక్క త్రోవలో వెళ్ళి అనేకమంది మరణిస్తారు. ఆత్మీయ మరణమునకు ఇది ప్రారంభం. కొన్ని సార్లు దేవుడు వారిని చివరి దశకు తీసుకుని వచ్చి, జీవితంలో అనుకున్నది యేదీ సాధించలేక పోయాము అనే అవగాహనకు తీసుకుని వస్తాడు. మనుష్యులు వారి స్వమార్గాలలో ప్రయాణించినప్పుడు తిరిగి దేవుడు వారిని వెనుకకు తీసుకుని రావడం ఎంతో మంది జీవితాలలో చూస్తాము. కారణం వారికున్నదంతా ఖర్చు చేసి, వారి కోరికలన్ని తీర్చుకొని, వట్టి చేతులతో చివరకు దేవుని అవసరతను గ్రహించి తీర్మానం చేసుకుంటారు.

పై విధంగా ప్రవర్తించుటకు సమయం లేదు. కాలం వేగంగా వెళ్ళిపోవు చున్నది. రాత్రి గతించెను, పగలు సమీపించెను. దేవుని పరిశుద్ధ స్థలములో నిలుచుటకు ఈ దినమే సరియైనది. నిన్ను నీవు ఉపేక్షించు కోవలసిన దినము ఎందుకనగా పరిశుద్ధ స్థలము బలి అర్పణ స్థలము. దేవునికి అర్పించ వలసిన బలి అర్పణ నీవే. కాబట్టి నిన్ను నీవు ఉపేక్షించుకొని ప్రతి దినం సిలువను ఎత్తికొని ఆయనను వెంబడింప వలెను.

మత్తయి 10:38 **ఎవడైనను తన సిలువ నెత్తుకొని నన్ను వెంబడింపని వాడు (నన్ను హత్తుకొని, నామాదిరి అనుసరించి జీవించి, అవసరమైతే చనిపోటకు సిద్ధపడని వాడు) నాకు పాత్రుడు కాదు.** షూలమ్మీతీ స్థిరమైన తీర్మానము కల వ్యక్తి. నీ ప్రాణం పోతుంది కాని నీవు జీవించే ఉంటావు అనేది సత్యము. ఈ రెండు విషయాలు ఒకే సమయంలో జరుగుచూ ఉంటాయి. నీ ప్రాణం చనిపోవడం మొదలైనప్పుడు నీవు జీవించడం ప్రారంభమవుతుంది. ఒక వేళ ఈలాంటి ప్రక్రియ నీ జీవితంలో జరుగక పోయినట్లయితే నీవు నాకు పాత్రుడవు కావు అని దేవుడు అంటున్నాడు. 39 వ వచనము **తన ప్రాణమును దక్కించు కొనువాడు దానిని పోగొట్టుకొనును గాని నా నిమిత్తము దానిని పోగొట్టు కొనువాడు దానిని దక్కిం చుకొనును.** నీ ప్రాణమును కలిగి దానిని క్రీస్తుకు బల్యర్పణముగా అర్పింపక, క్రీస్తు ప్రేమను నీ ద్వారా లోకమునకు వ్యక్తపరచుటకు అంగీకరింపకపోయినట్లయితే, నీవు ఉన్నత రాజ్యమును అనగా దేవుడు ఏర్పరచిన రాజ్యమును పోగొట్టుకుంటావు. ఈ లోక సంబంధమైన మనస్సుతో జీవించాలని తీర్మానించుకున్నావు కాబట్టి దేవుడు నిన్ను జీవించుటకు పిలచిన ఆత్మీయ జీవితమును పోగొట్టుకుంటావు. కావున దేవుడు చెప్పినదేమిటంటే నీవు ఎవరిని సేవించాలని కోరుకుంటావో ఈ దినమే నిర్ణయించుకో. నన్ను కోరుకో, ప్రతిదినము నన్ను కోరుకో అని దేవుడు చెప్తున్నాడు. మనము దేనిని ఎన్నుకుంటామో దానికే బాధ్యులము. దేవుడు చెప్పినదంతా సత్యము అని మనం గ్రహించాలి. ఆయన అంటే ఎంత సత్యమో ఆయన వాక్యం కూడా అంతే సత్యము. దేవుడు చెప్పేదంతా యధార్ధము. నీవు దేవుని నమ్మినట్లయితే నీవు వినిన దాని ప్రకారం నడుచుకుంటావు. విశ్వాసము అనగా క్రియ. ప్రతి మాట తండ్రి వద్దనుండి వచ్చినది కాబట్టి దాని ప్రకారం నీవు కార్యము చేయగలవు. ఇప్పుడు మనం తిరిగి షూలమ్మీతీ

వద్దకు వెళదాము పరమగీతము 4:6 ఎండ చల్లారి నీడలు(ఆలోచనలు) జరిగిపోవు వరకు గోపరస పర్వతము లకు, సాంబ్రాణి పర్వతములకు నేను వెళ్ళుదును ( నేను ఆరాధించే వాని యొద్దకు) అనగా క్రీస్తులో దాగి ఉండడం నేను కొనసాగిస్తాను. దేవుని ఆత్మ అభిషేకవే సాంబ్రాణి పర్వతము. ఆమె ఆయనతో నడవాలని, తనకు తాను ఉపేక్షిం చుకొని ప్రతి దినం ఆయనకు తన్ను తాను అర్పించుకోవాలని ఆశ పడుచున్నది. గోపరస పర్వతము, సాంబ్రాణి పర్వతము యొద్దకు వెళ్ళుదును అనగా నా ఆత్మ ఎవరిని ఆరాధిస్తుందో ఆయన యొద్దకు వెళ్ళుదును. నా ప్రియురాలా నీవు ఎంత సుందరివి అని ఆయన ఆశ్చర్యపోవుచున్నాడు. నీలో లోపమేమియు లేదు అని ఆమె వైపు చూచి చెప్పుచున్నాడు. ఇది ఆసక్తికరమైన విషయము కాదా? నీవు నీటి బాప్తిస్మము మరియు అగ్ని బాప్తిస్మము వద్దకు వచ్చావు కాబట్టి ఆయనలో నీ పరిపూర్ణత్వాన్ని చూస్తున్నాడు. ఆయన నీలో దోషములు చూడలేకపోయి నప్పటికిని నీలో మార్పు చెందవలసిన విషయాలను గురించి నిన్ను తొందర చేస్తున్నాడు. యేసు సిలువలొ జరిగించిన సంపూర్ణ కార్యాన్ని ఆయన చూస్తున్నాడు. ఆయన ఆమెను లెబానోను నుండి బయటకు రమ్మని అడుగుచున్నాడు అనగా మరియొక అనుభవాన్ని, మరియొక మార్పును ఆయన కోరుచున్నాడు. ఆయనతో కలిసి లోతైన అనుభవము లోనికి వెళ్ళాలని ఆయన కోరుచున్నాడు. సింహపు బోను నుండి అనగా సాతాను బంధకాల నుండి బయటకు రమ్మని ఆయన పిలుచు చున్నాడు. సాతాను ఎవ్వరు అని ఆశ్చర్యపడవద్దు. నన్ను ప్రేమించే విషయంలో అభివృద్ధి పొందు. ఆ విధంగా చేయుట వలన నిన్ను ఇబ్బంది పెట్టే సాతాను ఇక అక్కడ ఉండడు. చిరుతలు ఉండే పర్వతము నుండి అనగా అనేక సమస్యలనుండి బయటకు రా. నీ మనస్సులో అనేక రకాల పర్వతాలు (సమస్యలు) ఉన్నాయి. వాటి ద్వారా సాతానుడు నిన్ను దొంగిలించుటకు ప్రయత్నిస్తు న్నాడు. కావున వాటి నుండి బయటకు రా.

ఆమె ఎంత సౌందర్యవంతు రాలుగా ఉందో, ఆమెను అయన ఎంతగా ప్రేమిస్తున్నాడో ఆమెకు మరల చెప్తున్నాడు. చాలా సందర్భాలలో మనము త్రోవ తప్పినప్పుడు మరల సంబంధాన్ని నూతనపరచు కొనేట ప్పుడు దేవుడు పైన చెప్పిన మాటలు మనతో కూడా చెప్పుచున్నాడు. పరమగీతము 4:11 లో **ప్రాణేశ్వరీ, నీ పెదవులు తేనియలొలుకుచున్న ట్టున్నవి. నీ జిహ్వాక్రింద మధుర క్షీరములు కలవు. నీ వస్త్రముల సువాసన లెబానోను సువాసనవలె నున్నది.**

ఆమె ప్రియుడు చెప్పినదేమనగా, ఆమె మూసివేయబడిన తోట అని ఆ కారణంగా ఆమెలోనుండి బయటకు యేమియు ప్రవహించుట లేదు. ఆమె అన్నియు కలిగియున్నప్పటికి యేమియు విడుదల చేయట లేదు. ఆమె తోట, అతను తోటమాలి. ఆమె మూసివేయబడి ఉన్న కారణంగా నేను ఆమె నుండి బయటకు వచ్చి నేను ఆశించిన మార్గాన్ని వ్యక్తపరచలేక పోవుచున్నాను అని ఆయన చెప్పుచున్నాడు. పరమగీతము 4:13 **నీ చిగురులు దాడిమవనము వింతైన శ్రేష్ఠ ఫలవృక్షములు కర్పూర వృక్షములు జటామాంసి వృక్షములు**. ఆమెలో అన్ని రకాలైన విషయాలు ఆగరు, గోపరసము, అనగా దేవుని అభిషేకము, శక్తి అన్నీ కూడా ఆమెలో ఉన్నాయి, అవి మూసివేయబడి ఉన్నాయి అని ఆమెను గురించి ఆయన మాట్లాడుచున్నాడు. అభిషేకమును, తండ్రియొక్క పరిపూర్ణతను కలిగి యున్నావు. నా పరిపూర్ణత నీలో ఉంది. కాని అవి బయటకు రావడం లేదు ఎందుకనగా నీవు మూసివేయబడి ఉన్నావు. 16 వ వచనము **ఆమె ప్రార్థిస్తూ అంటుంది, ఉత్తర వాయువూ (చల్లని గాలి) ఏతెంచుము. దక్షిణ వాయువు**

**వేంచేయుము.** మండుచున్న అగ్ని గుండా వెళ్ళాలి అని ఆమెకు తెలుసు. ఆవె హృదయంలో ఉన్న మలినాలను తొలగించుటకు ఉత్తర గాలి ఆమె తోటలో వీచుట వలన ఆవె ఎప్పటికి బంధింపబడి ఉండలేదు. తాను ప్రేమించిన ప్రియుని కోసం తనలో నుండి పరిమళ వాసనలు ధారాళముగా పరిమళించాలని ఆమె కోరుచున్నది. తన ప్రియుడు తన తోటలోనికి వచ్చి తను కోరుకొనిన ఫలాలు భుజించాలని కోరుచున్నది. తోటమాలిగా ఉన్న ఆమె భర్త ఆమె కొరకు వేచి ఉన్నట్లుగా చూచుచున్నది. ఆ తోటమాలి దేవుడే. నీవు ఆయన తోట కాబట్టి నిన్ను సేద్యము చేసి కలుపు మొక్కలను ఏరివేయు చున్నాడు. నీలోనుండి ఫలములు రావలెనని ఆయున ప్రయాస పడుచున్నాడు. ప్రేమ, సంతోషము, సమాధానము అనే ఫలాలను నీవు ఫలించుట ద్వారా ఆయన వాటిని భుజించి జీవించాలని మరియు ఇతరులకు పంచుట ద్వారా వారు కూడా జీవించాలని ఆయన కోరుచున్నాడు. ఈ విధంగా దేవుడు క్రియ జరిగించు చున్నాడు. ఈ విధంగా దేవుని రాజ్యంలో ఉండే ప్రేమ, సంతోషం, సమాధానమును ఇతరులు అనుభవిస్తారు. షూలమ్మీతీ ఆయనను అనుమతించుట ద్వారా ఆమెలో మార్పును ఆయన తీసుకుని రాగలడు. ఉత్తరపు పవనములు వీయ వలసినంతగా వీయాలి అని ఆమె చెప్పుచున్నది. నాలో మార్పు తెచ్చుటకు నీవు చేయు ప్రయత్నము వలన నాకు కోపం లేదు ఎందుకనగా దాని ద్వారా షరతులు లేని ప్రేమను నాకు చూపించు చున్నావు. దాని ఫలాలను మానవులందరూ అనుభవిస్తారు. ఆయన ఆమెతో చెప్పిన దేమనగా పరమగీతము 5:1 **నీవు నా దానవు అని నాకు తెలును**. ఓహ్ ఆమె నిజంగా ఆయనను ప్రేమిస్తుందని ఆమె తెలుసుకోవడం మొదలు పెట్టింది. ఆయన అంటున్నాడు, నా సహోదరీ, నా ప్రాణేశ్వరీ, నా ఉద్యానవనమునకు నేను ఏతెంచితిని నీ నోటి మాటల ద్వారా వచ్చె జటామాంసిని గంధవ ర్గములను కూర్చుకొనుచున్నాను. మిక్కిలి విలువ గల సుగంధ ద్రవ్యములను కూర్చు కొనుచున్నాను. మాధుర్యమైన మాటలు యేవనగా నా స్వభావమును సంతరించుటకు నీవు చనిపోవుటకు, మూల్యం చెల్లించుటకు సిద్ధం అనే మాటలు. నీ జీవితాన్ని నిజంగా ఆయన కొరకు త్యాగం చేయుటకు నీవు ఇష్టపడినట్లయితే ఆయన సంతోషించి గంతులు వేస్తాడని నీకు తెలుసా? అది నీ ప్రియునికి ఆనందాన్ని కలుగ జేస్తుంది. పరమగీతము 5:1 **తేనెయు తేనెపట్టును భుజించుచున్నాను. క్షీర సహిత ద్రాక్షారసము పానము చేయు చున్నాను. నా సఖులరా, భుజించుడి లెస్సగా పానము చేయుడి.** నా ప్రియురాలిని మీరు అపనమ్మ కస్తురాలుగా చేయలేరు. దేవుని ప్రేమ అతని యెడల కూడా అపనమ్మ కమైనది కాదు. నా ప్రియురాలా నా ప్రేమను తృప్తిగా ఆస్వాదించు. ఆమె నా దానిగా ఉండుటకు, మూల్యం చెల్లించుటకు నిర్ణయి ంచుకుంది. ఇది చాలా ఆసక్తి కరమైనది, ఇది నీ జీవితంలో కూడా జరుగును.

నీ ప్రియుని స్వరమును స్పష్టముగా వినగలిగే అద్భుతమైన అనుభవం నీకు ఉందా? ఆ అద్భుతమైన ప్రేమను గూర్చి ఆయన నీతో మాట్లాడుచున్నప్పుడు నీవు పొందే అనుభూతి వివరింప శక్యము కానిది. తన ప్రియునితో ఆమె ఈ అనుభవం పొందిన తరువాత తన పడకకు వెళ్ళి నిద్రపోయినది. కొన్నిసార్లు ఇటువంటి అనుభం నీకు నాకు కలుగవచ్చు. నేను పరిచర్యలో తలమునకలై యుంటాను. చాలా మంది దేవుని వద్దకు వచ్చినప్పుడు ఆయన వారికి అద్భుతమైన ఆయన ప్రేమను వారి హృదయంలో కుమ్మ రించినప్పుడు వారు ఎంతో నెమ్మది పొంది విశ్రాంతి తీసుకుంటారు. నీవు ప్రేమించిన వారిని నీవు విచారిస్తూ ఉండాలి కదా ఎందుకు అలా చెయ్యావు అని అడిగాను. ఆయనను మనము

వెంబడించాలని ఆయన మనలను ప్రేమిస్తున్నాడు. అది ఆయన విధానం. నీవు ప్రతి దినము ఆయునను వెంబడించే వానిగా ఉండాలి. వారంలో ఒక రోజు ఆయనను వెంబడిస్తే సరిపోదు. నీ ప్రియుని కొరకు సమయమును కేటాయించుకొని అనుదినం వెదకాలి. పరమగీతము లో చూచినట్లయితే ఆయున రాత్రి జామున కూడా ఆమె యెద్దకు వచ్చినట్లు చూస్తాము. రాత్రి జామున కూడా ఆమెతో సంభాషణ చేయుటకు ప్రయత్నించాడు. పరమగీతము 5:2 **నా సహోదరీ, నా ప్రియురాలా, నా పావురమా, నిష్కళంకురాలా, ఆలకింపుము నా తల మంచుకు తడిసినది.** మరొక మాటలో చెప్పాలంటే నీతో మాట్లాడుటకు, సహవాసం చేయుటకు అభిషేకం ఇక్కడ ఉన్నది. ఆమె పరిశోధించుటకు మొదలు పెట్టినది. అనగా నేను లేచి నా వస్త్రములు వేసుకొని నా చెప్పులు తొడుగుకొనాలి. దేవుడు ఎప్పుడైనా నిన్ను దర్శించి నీతో మాట్లాడుట మొదలు పెట్టినప్పుడు, నీ దృష్టి ప్రక్కకు తప్పినది, నీ మనస్సు నీ ప్రియుని మీద లేదు కనుక నీనుండి దూరముగా వెళ్ళిపోవుచున్నాడు. ఆయన ద్వారము వద్ద నిలచి యున్నాడు. ద్వారము ఆమె హృదయము. రాత్రి జామున ఆయన వచ్చి తలుపుతీసి ఆమెతో సంభాషించాలని ఆశపడియుండగా ఆమె నిద్రపోవాలని నిర్ణయించుకున్నది. ఇక్కడ యేమి జరిగిందో చూడండి. దేవుడ వచ్చాడు గాని బయటకు వెళ్ళిపోయాడు. మనకు కూడా ఆ విధంగా జరుగవచ్చు. మన దృష్టి ఆయున వైపునకు కాకుండా వేరే దానిమీద పెట్టినట్లయితే ఆయన మనలను విడచి వెళ్ళవచ్చు. ఆయన మనకు శాశ్వతంగా దూరం అయిపోయే అవకాశం ఉంది. కావున ఆయన తలుపు యెద్ద నిలచియున్నాడు. ఆ తలుపు ఆమె హృదయమే. ఆమె ద్వారము తెరచి, రాత్రియందు ఆమెతో సంభాషించాలని ఆయున వేచి యుండగా ఆమె మాత్రం వెళ్ళి నిద్రపోవాలని నిర్ణయించుకున్నది. ఇక్కడ యేమి జరిగిందంటే, దేవుడు వచ్చినప్పుడు ఆమె ప్రక్కకు వెళ్ళిపోయినది. ఆయనను గాక ఈ లోక విషయాలను చూచి ఆకర్షించబడిన స్థితి ఉంటే ఆయన తిరిగి వెళ్ళిపోతాడు.

దేవుడు నీతో మాట్లాడిన సందర్భములు జ్ఞాపకము చేసుకున్నప్పుడు ఇది ఎంతో అద్భుతము అని అంటావు కాని అంతలోనే నీవు వదిలి వచ్చిన పని జ్ఞాపకమునకు వచ్చి వాటిని గురించి వెళ్ళి తిరిగి వచ్చి చూస్తే ఆయన అక్కడ లేడు. నీవే ఆయనను బయటకు పంపివేసావు. ఇది ఒక ఉదాహరణగా చెప్పియున్నాను.

పరమగీతము 5:5 **నా ప్రియునికి తలుపు తీయ లేచితిని నా చేతులనుండియు నా వ్రేళ్ళ నుండియు జటామాంసి గడియల మీద స్రవించెను** కనుక అభిషేకము అక్కడ ఉన్నదని గ్రహించినది. పరమగీతము 5:6 **నా ప్రియునికి నేను తలుపు తీయునంతలో అతడు వెళ్ళిపోయెను. అతని మాట వినుట తోనే నా ప్రాణము సొమ్మసిల్లెను. నేనతనిని వెదకినను అతడు కనబడక పోయెను. నేను పిలిచినను అతడు పలుకలేదు.** అందరికి కలిగే ఇలాంటి అనుభవము నీకు కూడా కలుగవచ్చు. ఆయన ప్రేమను నీవు కోరినను అది నీకు దొరుకలేదు.

ఆయన నా కొరకు యేమి తెచ్చినను, నేను ఆయన కొరకు వెతుకుతాను. నీవు వెదకిన ప్రతి సారి ఆయన దొరుకుతాడు. ఆయనను వెంబడించేవారిని ఆయన ఇష్టపడ తాడు. మనము చాలా త్వరగా చాలా సులువుగా వదిలివేస్తాము. 6 వ వచనం నేను అతనిని వెదకినను అతడు కనబడక పోయెను. నేను పిలిచినను అతను పలుకలేదు. ఆమె ఇతర మనుష్యుల యెద్దకు వెళ్ళి నా ప్రియుడు ఎక్కడ అని విచారణ చేసినది. 8 వ వచనము యెరూషలేము కుమార్తెలారా నా ప్రియుడు మీకు కనబడిన యెడల

ప్రేమాతిశయము చేత నీ ప్రియురాలు మూర్ఛిల్లెనని చెప్పుడి ( అనగా ఆయనతో ఉండుటకు ప్రేమలో మూర్ఛిల్లుట).

నీవు ఆయనతో ఉండాలని మూర్ఛిల్లుచున్నావా? ప్రతి సమయంలోను ఆయనతో ఉండుటకు మూర్ఛిల్లాలి. ప్రతి సమయంలోను నీవు అయనతో ఉంటున్నావా అనగా సంభాషించుచున్నావా? జీవితంలో దేవునితో ప్రతిదినం సంభాషించుటకంటే ప్రాముఖ్యమైన విషయం మరొకటి లేదు. ఆమె ఇతరులతో నా ప్రియుని నేను కనుగొన లేకపోయాను అని చెప్పుచున్నది.

ఆమె తన ప్రియుని వర్ణించిన విధానము నిజముగా ప్రత్యేకముగా ఉన్నది. అతని రూపమును వర్ణించినది. ఆమె ఎలా మార్పు చెందుతుందో ఆమె చూస్తుంది. నేను మరల ఒక సారి చెప్పనా?ఆయన ఎలా ఉన్నాడో అలానే ఆయనను చూసి తెలుసుకొనే స్థితికి ఆమె వచ్చినది. ఆయన ఎలా ఉన్నాడో అ విధంగానే మనము కూడా ఉన్నాము అని దైవ వాక్యం చెప్తుంది. కొంతమంది దైవ సేవకులు దేవునిని నిజంగా తెలుసుకొనరు. ఈ భూమిమీద నీవు నిజంగా ఖచ్చితంగా ఉండలేవు మరియు నీ ఆత్మ ఈ భూమి మీద ఉన్నంతవరకు పవిత్రపరచబడలేదు అని కొంతమంది చెప్తారు. నీవు మరణముయి సమాధి గుండా వెళ్ళుట ద్వారా గాని లేక రెండవ రాకడలో ఆకాశమండలమునకు ఎగిరిపోవుట ద్వారా మాత్రమే పవిత్రపరచ బడతాము అని చెప్తారు. వారు చెప్పుచున్నది యేమైనా అది నిజం కాదు. వారి బోధ మరియు నమ్మకం దైవ వాక్యం లోనిది కాదు. మనము సంపూర్ణత్వం పొందవలెనని పౌలు చెప్పుచున్నాడు. క్రీస్తు పోలికలో మన ఆత్మ పరిణితి చెందాలని పౌలు చెప్పుచున్నాడు. ఆ సేవకులు సత్యాన్ని చెప్పుటలేదు. నిత్యము పరిణితి చెందకుండా చేయుచున్నారు.

ఇక్కడ ఒక విషయాన్ని మీతో పంచుకోవాలి. ఈ విషయము మీ హృదయములను తాకును అని నేను నమ్ముచున్నాను. దేవుడు ఇశ్రాయేలీయులను ఎంతగా ప్రేమించాడో ఎన్ని సంవత్సరములు వారి తిరుగు బాటును ఓర్చుకుని, వారు దేవుని యెద్దకు రావలెనని ఎన్ని సంవత్సరములు ఆయన కనిపెట్టియున్నాడో ఆలోచించండి. వారిలో ప్రతి ఒక్కరి గురించి ఎంత ఓర్పును, సహనమును కనుపరచి యున్నాడు. వారి హృదయములు తిరుగుబాటు చేసి ప్రక్కకు తొలగిన కారణంగా వారు వాగ్దాన దేశంలోనికి ప్రవేశించ లేక పోయారు. వారిలో ఎక్కువ మంది అరణ్యములో చనిపోయారు. క్రీస్తు జన్మించకముందు 3,500 సంవత్సరాల క్రితం వారు చనిపోయారు. వృక్షము పడిపోయినట్లు వారు పడిపోవుదురు అని బైబిలు చెప్పుచున్నది. ఈ విషయాన్ని చాలా లేఖనాలు చెప్పుచున్నవి. ప్రకటన 22:11 అన్యాయము చేయువాడు ఇంకను అన్యాయమే చేయనిమ్ము. అపవిత్రుడైన వాడు ఇంకను అపవిత్రుడుగానే ఉండనిమ్ము. పరిశుద్ధుడు ఇంకనూ పరిశుద్ధునిగానే యుండనిమ్ము. అనగా నీవు ఇప్పుడు ఏ స్థితిలో ఉన్నావో ఆస్థితిలోనే ప్రభువు రాకడ వరకు కొనసాగుతావు. ఆసక్తికరమైన విషయం యేమిటంటే దేవుడు ఇశ్రాయేలీయులను ప్రేమించినప్పటికి అది వారి కన్నులకు మరుగు చేయబడినది. అన్య జనులకు సువార్త అందించుటకు ఇశ్రాయేలీయులకు గ్రుడ్డితనము కలుగజేయబడినది. ఆ విధంగా ఇశ్రాయేలీయులను దేవుడు తృణీకరించాడు కాని మరల ఇశ్రాయేలీయులను రక్షిస్తాను అని దేవుడు చెప్పి యున్నాడు. రోమా 11:23 **వారును తమ అవిశ్వాసములో నిలువకపోయిన యెడల అంటు కట్టబడుదురు. దేవుడు వారిని మరల అంటు కట్టుటకు శక్తిగలవాడు.**

దేవుడు మనకొరకు పంపిన యూదా స్త్రీని నేను ఎప్పటికి మరువలేను. తన మనస్సు అనే

అరణ్యములో ఆమె తిరుగు లాడుతుంది. మనకు పరిచర్య చేయుటకు ఆమె వచ్చినది. ప్రభువు ఆమెకు పరిచర్య చేయుట ప్రారంభించినపుడు ఆయన ఆమె తరాల వారిని చూచుటకు ఆమె కన్నులు తెరచి యున్నాడు. వారు మనస్సు అనే అరణ్యములో ఇంకనూ తెరుగులాడుచున్న యూదులు. ప్రభువు కృపకల వాడు. ఎన్ని సంవత్సరములు ఆమె ప్రజలు అరణ్యములో తిరుగులాడుచున్నారో ఆలోచించండి. వారు చెదరిపోయిన మనుష్యులు గాని క్రీస్తు మన స్సునుండి వేరు చేయబడలేదు. క్రీస్తు ప్రేమ వారిని అరణ్యమునుండి బయటకు తెచ్చినది. నీ కిష్టమైనపుడు అరణ్యమునుండి నీవు బయటకు రావచ్చు. అనుదిన బలిని నీవు కొనసాగిస్తూ, క్రీస్తుకు వ్యతిరేకమైన విషయాలను దహించి వేయుటకు నీవు ఆయునకు అవకాశం ఇస్తున్నట్లయితే నీకు రెండవ మరణములో పాలు ఉండదు. క్రీస్తు ప్రేమ అనే బాప్తిస్మము ద్వారా రెండవ మరణము అయినటువంటి అగ్నిగుండమునుండి తప్పిం పబడతావు. చివరకు 3,500 సంవత్సరముల వరకు వారు అగ్ని గుండములో ఉన్నారు, ఆ తరువాత వారు విడిపించబడ్డారు. యేసు పాతాళలోకమునకు వెళ్ళినప్పుడు చెరలో ఉన్న కొన్ని ఆత్మలకు ఆయన సువార్త ప్రకటించాడు అని నేను నమ్ముచున్నాను. అరణ్యములో ఉండుట అనగా చెరలో ఉండుటయే. ఇది ఆసక్తికరంగా లేదా?దీనిని మీరు అర్థం చేసుకుంటున్నారని నేను నమ్ముచున్నాను. నేను చెప్పుచున్న వాటి సారాంశమును గ్రహించగలుగుచు న్నారా? మీరు తమాషాగా నావైపు చూస్తున్నారు. దేవా ఈ విషయమును మాలో అమలు చెయ్యి అని అడిగాను. నీ, నా జీవితాలలో యేసును ప్రతిదినం అనుమతించుట ద్వారా ఆయన మార్గంలో మనము నడువగలము అనేది చాలా ప్రాముఖ్యమైనది.

ఆమె తను ప్రేమించిన వానిని గురించి అందరికి వివరిస్తూ ఉన్నప్పుడు ఆయన ఆమెలో కార్యము చేయుట ప్రారంభించాడు. పరమగీతము 6:9 **నా పావురము నిష్కళంకురాలు ఒకతే ఆమె తన తల్లికి ఒకతే కుమార్తె కన్నతల్లికి ముద్దుబిడ్డ. స్త్రీలు దాని చూచి ధన్యురాలందురు.** ఆమె ఆశీర్వదించబడి సంతోషంగా ఉంది అన్న విషయాన్ని వారు గ్రహించారు. కారణం ఆమె ప్రేమించిన వానితో తనకు ఉన్న సంబంధం అలాంటిది.

తన ప్రియునితో ఆమెకు ఉన్న సంబంధమును బట్టి రాణులు, ఉపపత్నులు ఆమెను పొగుడు చున్నారు. షూలమ్మీతీ విషయంలో ఒక ప్రత్యేకత ఉన్నది. ఆమె వారిని విడచి వెళ్ళవలెనని కోరుచున్నది గాని వారు ఆమెతో చెప్పేది (13 వ వచనం) మేము నిన్ను ఆశ తీర చూచుటకై తిరిగి రమ్మ, తిరిగి రమ్మ. షూలమ్మీతీ యందు మీకు ముచ్చట పుట్టించునది ఏది. అది ఆమె చూడలేక పోయినది. చాలా సార్లు దేవుడు మనలో చేసే కార్యము ఇతరులు చూడగలరు కాని మనము చూడలేము. మనుష్యులు నీవైపు తేరి చూస్తారు కారణం క్రీస్తును నీలో చూస్తున్నారు.

పరమగీతము 7:1 లో ఆమె స్నేహితులు ఆమె ఆకర్షణీయమైన రూపమును పొగడుచున్నారు. ఆమె అందంలో ఉన్న ప్రభువు రూపమును వారు చూచుచున్నారు.

**నీ పాద రక్షలతో నీవెంత అందముగా నడచుచున్నావు. రాజకుమార పుత్రికా, నీ ఊరువులు శిల్పకారి చేసిన ఆభరణ నూత్రవములవలె ఆడుచున్నవి.** ఆమె జీవితంలో ప్రతి అంశాన్ని దేవుడు ఎలా సరిచేస్తూ ఆయన రూపంలోనికి మార్చుచు న్నాడో వారు చూస్తున్నారు. దేవుని క్రియ ప్రారంభమయినప్పుడు ఆమెలో నిజమైన ఎదుగుదల కనిపిస్తుంది. 9వ వచనము **నీ నోరు ద్రాక్షారసము వలె ఉన్నది ఆ శ్రేష్ఠ ద్రాక్షారసము నా ప్రియునికి మధుర పానీయము. అది నిద్రితుల**

**యధరములు ఆడజేయును 10 వ వచనము నేను నా ప్రియుని దానను ఆయన నా యందు ఆశగలిగి ఉన్నాడు. 11 వ వచనము నేను ప్రేమించినవాడా రమ్ము పొలము లోనికి వెళ్ళుదము.** ఈమె తన గురించి మరచిపోవుచున్నది. పంట కోతకు వచ్చినది పంటను లోనికి తీసుకొని రావలెనని కోరిక కలిగియున్నది. ఇప్పుడు ఆమె పరివక్వము చెందినది కావున అతనితో పొలములోనికి గ్రామాల లోని విశ్రాంతి గృహములకు వెళ్ళుటకు ఇష్టపడు చున్నది. 12 వ వచనము పెందలకడ లేచి ద్రాక్షవనములకు పోదుము ద్రాక్షావల్లులు చిగురించెనో లేదో, వాటి పువ్వులు వికసించెనో లేదో దాడిమ చెట్లు పూత పట్టెనో లేదో చూతము రమ్ము అక్కడనే నా ప్రేమ సూచనలు చూపెదను. దేవుడు నిన్ను ఇక్కడికి తీసుకొని వచ్చినపుడు నీ హృదయం ఆయనకు సమర్పిం చినపుడు నిన్ను నీవు వట్టివానిగా పరిగణిస్తావు. ఒకని ప్రాణము ఇచ్చుటకుంటె ఎక్కువైన ప్రేమ లేదు. దేవునికి నీవు సమీపమయ్యే కొలది, నీ హృదయం దేవునిపై నిలిపే కొలది నీ నిస్సహాయతను గ్రహించి దేవుని శక్తిపై ఆధారపడతావు.

ఒకని ప్రాణము పెట్టుటకంటె అధికమైన ప్రేమ మరొకటి లేదు మరియు దేవుని నీ జీవితంలోనికి అనుమతించుట ద్వారా ఇతరులకు కూడా ఈ పరిచర్య అందుతుంది. అది నీ ఎదుగుదలలో భాగము. నీవు ఎదిగి పరిపక్వము చెందావు. అది అతనికి నీకు మధ్య ఉన్న ప్రేమ సంబంధము. నీ సమయం ఆయనకు ఇచ్చుట ద్వారా నీవు ఆయనను ఎంత ప్రేమిస్తున్నావో తెలియుచున్నది.

ఒక ముఖ్య విషయము నేను మీకు తెలియచేయుచున్నాను. పరమగీతం 8:5 లో ఆమె చివరకు అరణ్యమునుండి వేరు వేరు అనుభవాల ద్వారా పూర్తిగా బయటకు వచ్చినది. అతను ఆమెను గూర్చి చెప్పినది యేమనగా తన ప్రియుని మీద ఆనుకొని అరణ్య మార్గమున వచ్చునది ఎవతె? నిన్ను విరుగగొట్టుటకు, గర్వమును, స్వచిత్తాన్ని తీసివేసి ఆయునతో ఏకత్వము పొందుటకు అరణ్య అనుభవము సహాయపడుతుంది. ప్రతి సమయంలోను ఆయన తన ఆత్మను నీకు సమీపముగా తెచ్చుటకు కారణం నిన్ను కూడా ఆ విశ్రాంతిలోనికి తెచ్చుటకు, ఆయనలో ఏకత్వము పొందుటకు మరియు దేవుని మీద మాత్రమే ఆధారపడుటకు సహాయ పడును.

నీ వ్యక్తిగత జీవితంలో నీ స్వంత ప్రణాళికలు నెరవేరలేకపోయినట్లయితే అప్పుడు నీవు నీ ప్రియుని మీద ఆధారపడలేదని నీవు గ్రహిస్తావు. నన్ను దేవుడు పంపించకపోయి నట్లయితే నేను ఎక్కడికి వెళ్ళలేను. ప్రతి దినం ప్రభువు దినం. సబ్బాతు అనగా విశ్రాంతి. అనగా ప్రతి దినం విశ్రాంతి దినం. యెషయా 58:13 విశ్రాంతి దినమున వ్యాపారము చేయకుండ నాకు ప్రతిష్టితమైన దినమని నీవు ఊరకుండిన యెడల, విశ్రాంతి దినము మనోహరమైనదనియు యెహోవాకు ప్రతిష్టిత దినమనియు ఘనమైనదియు అనుకొని దానిని ఘనముగా ఆచరించిన యెడల, నీ కిష్టమైన పనులు చేయకయు, వ్యాపారము చేయకయు, లోక వార్తలు చెప్పుకొనకయు ఉండిన యెడల, నీవు యెహోవా యందు ఆనందించెదవు. దేశము యొక్క ఉన్నత స్థలములమీద నేను నిన్ను ఎక్కించెదను. నీ తండ్రియైన యాకోబు స్వాస్థ్యమును నీ అనుభవములో ఉంచెదను యెహోవా సెలవిచ్చిన వాక్కు ఇదే.

పై వాక్యం సబ్మాతును మలినవరచే వారిని గురించి వ్రాయబడినది. వారు సబ్బాతు దినమున స్వంత పనులు చేసి, లోక వార్తలు చెప్పుకొని సబ్బాతును మలినపరచిన కారణాన ఉన్నతస్థల ముల మీద ఎక్కే అవకాశము చేజారినది. కాబట్టి అరణ్యమనేది నీ ప్రియునిమీద ఆధారపడుటకు తీసుకొని వచ్చేది. ఆయనను గూర్చి తప్ప దేనిని గూర్చి నీవు ఆలోచించ

లేవు. ఉదాహరణకు నీవు ప్రయాణము చేయాలని ప్రభువు చెప్పినప్పుడు, నీ స్వంత ఆలోచనలతో ప్రణాళికలు రచిస్తూ, దేవా ఎప్పుడు జరుగును అని అడగకుండా స్వంత ఇష్టానుసారంగా ముందుకు వెళుతూ ఉంటే ఏమి జరుగును. ఒకసారి ప్రభువు నన్ను నా ఇల్లు పోగొట్టు కొనుటకు ఇష్టపడుచున్నావా అని అడిగినప్పుడు ఔను ప్రభువా నీవు గుడారంలో ఉండమని చెప్పినట్లయి తే నేను అక్కడ ఉంటాను అని అన్నాను. ఆ విధమైన ప్రేమను నేను ఆయన యెడల కలిగియున్నాను. నా ఆస్థిని గురించి నాకు పట్టింపు లేదు కాబట్టి నా యిల్లు బేరం పెట్టాను. రెండు సంవత్సరాలు గడచిన తరువాత ప్రభువు అన్నాడు, ఎప్పుడు అనే దానిని గురించి నీవు నన్ను అడుగ లేదు. ఆయనపై ఆధారపడుట అనగా ఆయన సూచనలు గురించి కనిపెట్టుటయే. నీవు చేసే ప్రతి పని కూడా ఆయన మీద ఆనుకొనేదిగా ఉండాలి అని ఆయన ఆశిస్తున్నాడు. మనము చాలా సార్లు ఓడిపోవుటకు కారణం అన్నింటి విషయమై ఆయన మీద ఆధార పడలేకపోవుటయే. విజయం పొందిన సందర్భాలు మనం జ్ఞాపకం చేసుకోవాలి. ఆయన సూచనలు పాటించకపో యినట్లయి తే మరియొక నరకాన్ని మనం సృష్టించు కొనుచున్నాము. నేను చెప్పేది మీరు అర్థం చేసుకుంటున్నారా? యెషయా 5:13-15 వరకు ఈ విధంగా చెప్పబడింది. 13 వ వచనం **కావున నా జనులు జ్ఞానము లేక చెరవట్టబడిపోవుచున్నారు వారిలో ఘనులైన వారు నిరాహారులుగా ఉన్నారు. సామాన్యులు దప్పిచేత జ్వరపీడితులగుదురు. 14 వ వచనం అందుచేత పాతాళము గొప్ప ఆశ పెట్టుకొని అపరిమితముగా తన నోరు తెరచుచున్నది. వారిలో ఘనులును సామాన్యులును ఘోష చేయువారును, హర్షించువారును పడిపోవుదురు. 15 వ వచనం అల్పులు అణగ ద్రొక్కబడుదురు ఘనులు తగ్గింపబడుదురు. గర్విష్ఠుల చూపు తగ్గును.** క్రీస్తులో ప్రతిదినం త్యాగము చేయుటకు ఇష్టపడని ఆత్మల కొరకు నరకం తన నోరు పెద్దదిగా తెరుచుకొని యున్నది. మనుష్యుల హృదయంలో నరకం విశాలపరచ బడుతూ ఉంది. వారి అనుదిన జీవితంలో ప్రభువుకు బలి అర్పణ లేకపోవుటను బట్టి నరకం వెంబడి నరకం వారు అనుభవించుచు చున్నారు. దానియేలు గ్రంథంలో ప్రతి దినం బలి అర్పణ రద్దు చేయబడిన పరిస్థితి కనబడుచున్నది. మత్తయి 10:34-39 తన సిలువ నెత్తుకొని ఆయనను వెంబడించుటను గూర్చి చెప్పబడినది. నీవు క్రీస్తులో ఐఖ్యము చేయబడినపుడు ప్రభువు సిలువను ఎత్తుకొని వెళ్ళగలవు కారణం అక్కడ ఎత్తుకొనుటకు వేరే ఏదీ లేదు కాబట్టి. నీవు ఆయనలో ఏకమై ఉన్న కారణాన నీ మనస్సు ఆయనకు సంబంధించిన ఆలోచనలతో నిండి ఉంటుంది. నీవు చేయవలసిన పని చేసినట్లయితే నీవు కూడా ఆయన రాజ్యంలో ఉంటావు. నీవు ఆయన మీద విశ్వాసం ఉంచి, ఆయనకు విధేయుడవై ఆయనను ప్రేమిస్తే నీవు ఆయన ఉండు స్థలంలోనే నీవు ఉండబోతున్నావు మరి యే స్థలంలోనూ కాదు. పరమగీతం 8:5 **తన ప్రియుని మీద ఆనుకొని అరణ్యమార్గమున వచ్చునది ఎవతె? జల్దరు వృక్షము క్రింద నేను నిన్ను లేపితిని. అచ్చట నీ తల్లికి నీ వలన ప్రసవ వేదన కలిగెను. నిన్ను కనిన తల్లి యచ్చటనే ప్రసవ వేదన పడెను.**6 వ వచనము **ప్రేమ మరణమంత బలవంతమైనది ఈర్ష్య పాతాళము కంటె కఠోరమైనది. దాని జ్వాలలు అగ్ని జ్వాలా సమములు. ఇది యెహోవా పుట్టించు జ్వాల. నీ హృదయము మీద నన్ను నామాక్షరముగా ఉంచుము. నీ భుజమునకు నామాక్షరముగా నన్నుంచుము.** 7 వ వచనము **అగాధ సముద్రజలము ప్రేమను ఆర్పజాలదు. నదీ ప్రవాహములు దానిని ముంచివేయ జాలవు.** ఇది ప్రేమ సంబంధమును గూర్చి చెప్పబడినది. ప్రవాహము వలె అనేక

ఆలోచనలు అనేక సార్లు వచ్చినను దేవుని సహాయముతో ఆ ఆలోచనల ను మనస్సునుండి తీసివేయగలవు. ఆకాశమందున్న శక్తులు, అధికారం నిన్ను దేవుని ప్రేమనుండి ఎడబాపనేరవు. ప్రవాహ జలములు దేవుని ప్రేమనుండి వేరు చేయలేకపోవుటకు కారణం దాని వేరు క్రీస్తులో లోతుగా నాటబడి ఉన్నది. 7 వ వచనం **ప్రేమకై ఒకడు తన స్వాస్థ్యమంతయు ఇచ్చినను తిరస్కారముతో అతడు త్రోసి వేయబడును.** ప్రభువు పై నీకున్న ప్రేమను బట్టి నీ స్వాస్థ్యమంతయు ఇచ్చినను నీ శరీరం నిన్ను తృణీకరించును. ఈ లోకం ప్రభువును తృణీకరించినది కావున నిన్ను కూడా తృణీకరించును.

సహజముగా ప్రేమను కలిగిన పెండ్లి కుమార్తె ముఖము ప్రకాశము కలిగి ఉండును. దేవునితో ఉన్నప్పుడు కూడా ఇదే విధంగా ఉండును. ఆయనతో వివాహపు విహార యాత్ర చేయాలి. ఈ యాత్ర ఎక్కువ కాలము ఉండక పోవుటకు కారణం నీవు అరణ్యములోనికి వెళ్ళుటయే. ఇది జరిగినప్పుడు ఆ వ్యక్తి యొక్క ముఖములో ముడతలు పడిన కళ్ళు మరియు సంతోషము లేని స్థితి కనిపించును. దీనికి కారణం వారు అరణ్యములో ఉండుటయే. దేవుడు వ్యక్తులను మార్చుచున్నాడు.

ఆమె అతి సుందరి. పదివేల మందిలో అతి ప్రాముఖ్యమైనటువంటి ఆయనతో తన తీయని సంబం ధమును ప్రారంభించినది. నిజానికి పరమగీతములో ఆమె చెప్పినది యేమనగా ఆమెకు కలిగినది యేదైనను తీసుకొనవచ్చు. అతనికున్న ఆస్థిలో గాని, ద్రాక్షతోటలో గాని దేనిని ఆశించుటలేదు, యజమాని సహవాసం లో ఉన్న ఆనందాన్ని మాత్రమే ఆమె కోరుకొనుచున్నది. ఇంకనూ ఆయ నతో మధురమైన సహవాస జీవితమును ప్రారంభించుటకు ఆశపడుచున్నది. 14 వ వచనము **నా ప్రియుడా, త్వరపడుము లఘువైన యిఱ్ఱివలె ఉండుము గంధవర్గవృక్ష పర్వతముల మీద గంతులు వేయు లేడిపిల్లవలె ఉండుము**.

పర్వతము అనగా దేవుని పర్వతము అని మనకు తెలుసు. ఆమె ఆయనతో ఇంకా ఎక్కువగా ఐఖ్యము చేయబడినది. ఆమె ప్రయాణము దేవుని పర్వతమునకు కొనిపోబడి, సీయోను సంపూర్ణమైనదిగాను, సౌందర్యవంతముగాను మార్చబడి, దేవుని మహిమతో నింపబడి దాని సుగంధ పరిమళాలు భూదిగంతముల వరకు వెళ్ళును అని ఆమెకు తెలుసు. ప్రసంగి 12:1 పన్నెండు అనగా దేవుని రాజ్య పాలన. నీవు చేసే ప్రతి పనిలోను ఆయన పరిపాలన ఉండాలని ఆయన ఆశిస్తున్నాడు. 1 వ వచనము ఈ విధంగా చెప్తుంది **దుర్దినములు రాక ముందే ఇప్పుడు వీటియందు నాకు సంతోషము లేదని చెప్పు సంవత్సరములు రాకముందే నీ బాల్య దినములందే నీ సృష్టికర్తను స్మరణకు తెచ్చుకొనుము.** ప్రస్తుతం మనము దుర్దినములలో ఉన్నాము. ఈ వ్యక్తికి బాహ్య సంబంధమైన సంతోషములో ఆనందం లేదు అనే అవగాహన కలిగినది. క్రీస్తులో ఉన్న ఆత్మ సంబంధమైన విషయాలు మాత్రమే అతనిని తృప్తి పరచగలవు. 2 వ వచనం తేజస్సునకును, సూర్యచంద్ర నక్షత్రములకును చీకటి కమ్మకము ందే (దృష్టి మందగించబడుట) వాన వెలసిన తరువాత మేఘములు ( నిరుత్సాహము) మరల రాకముందే అనగా ఇవన్నీ జరుగక ముందే వీటిని తెలుసుకోవాలని వాక్యము చెప్పుచు న్నది. పరిశుద్ధ స్థలంలో నిలచుట, అనుదిన బలి అర్పణ గురించి నేను మరల చెప్పుట లేదు కాని దేవుడు మనలో ప్రతి ఒక్కరు ఆయనతో ప్రేమ కొనసాగించి లోతైన అనుభవంలోనికి వెళ్ళాలని, అలాగే ఆయనతో కలిసి నీ ప్రయాణం ఎక్కడికి వెళుతుందో నీకు చూపాలని ఈ ప్రయాణంలో ఆయనకున్న దంతా నీకు చూపాలని ఆశపడుచు న్నాడు. ఈ ప్రయాణము ముందుకు కొనసాగుచూ కొన్ని రోజులలో సంపూర్తి కాబడును.

అదే తనకు తానుగా పరిపూర్ణంగా బయలు పరుచుకొనుట. ఈ ప్రయాణము చేయుటకు ఆత్మ శ్రమపడ వలసి ఉన్నది. ఈ శ్రమ వెనుక ఉద్దేశ్యము యేమిటనగా మనము సృష్టిలో భాగస్తులముగా ఉన్నాము. ఈ శ్రమ మనలను సృష్టి పట్ల బాధ్యత కలిగిన వారుగా చేస్తుంది. సంపూర్ణులుగాను, పరిపక్వము చెందిన వారుగాను మార్చబడినప్పుడు ఈ సృష్టికి దానిలో ఉన్న వారికి తగిన సమయమందు పరిచర్య చేయుటకు శక్తి గలవారుగా చేస్తుంది. దేవుడు చాలా మంచివాడు!